Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే Special

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

శనివారం, 26 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD






# పటేల్ గేజట్ కోసమే.....పటేల్ యూత్ ఫోర్స్

## ప్రశ్న: పటేల్ యూత్ ఫోర్స్ ఎప్పుడు స్థాపించారు

రెండు సంవత్సరాల క్రితం.. మియాపూర్ కన్వెన్షన్ హాల్‌లో హైకోర్టు న్యాయమూర్తులు యం.లక్ష్మణ్ మరియు ఎడ్ల గంగాధర్ రిటైర్డ్ డిఐజీ అతిథిలతో ఘనంగా పటేల్ యూత్ ఫోర్స్ స్థాపించడం జరిగింది.

## ఇప్పటి వరకు ఎలాంటి కార్యక్రమలు నిర్వహించారు?

- కొండాపూర్‌లో జిల్లా కన్వీనర్ల సమావేశం నిర్వహించారు.
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో భారీ రాష్ట్ర స్థాయి కన్వినర్‌ల సమావేశం నిర్వహించారు.
- కొండాపూర్‌లో స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వింగ్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు.
- జిల్లాల జట్లతో కరీంనగర్‌లో ఫస్ట్ కమ్యూనిటీ (మున్నూరు కాపు) పటేల్ క్రికెట్ పటేల్స్ ప్రీమియర్ లీగ్ 33 టీంలతో రెండు రోజులు నిర్వహించారు.
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "పటేల్స్ యూత్ ఫోర్స్" స్టిక్కర్ యొక్క లోగో విజయవంతంగా ప్రారంభించబడింది..
- మొదటి టర్మ్ స్టిక్కర్ల పంపిణీ కొన్ని జిల్లాల్లో పంపారు.
- పటేల్ యూత్ ఫోర్స్‌కు చెందిన 443 కన్వీనర్ లతో ఉమ్మడి జిల్లా వారీగా 300 జూమ్ సమావేశాలను నిర్వహించారు.
- పటేల్ గేజట్ కోసం మొదటి వార్షికోత్సవం సందర్భంగా 1000పైగా యూత్ తో గర్జన సభ కరీంనగర్ లో నిర్వహించడం జరిగింది.
- ఈ కార్యక్రమంలో బొమ్మ వెంకన్న విగ్రహం నుండి కుమాల వేసి వీ కన్వెన్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ
- గర్జన మీటింగు కు ఎంపీ బండి సంజయ్ మరియు చల్ల హరిశంకర్, పురమళ్ళ శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా హాజరై యువతకు సందేశం ఇచ్చారు.
- పటేల్ ప్రీమియర్ లీగ్ 2 కరీంనగర్ లో 48 టీం లతో 3 రోజుల పాటు నిర్వహించడం జరిగింది చివరి రోజు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.
- పటేల్ లీగ్ 2ను కర్ణాటక రాయచుర్ మొదటి బహుమతి కరీంనగర్ గంగాధర రెండవ బహుమతి గెలుచుకున్నారు.
- రెండవ వార్షికోత్సవం సందర్భంగా పటేల్ గెజిట్ మరియు హాస్టల్ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర కన్వీనర్స్ యూత్ సభ్యులతో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో రెండో వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది.

## పటేల్ యూత్ ఫోర్స్ నిర్మాణం ఎలా చేస్తున్నారు?

- ఆన్లైన్ సభ్యత్వం కోసం వెబ్సైటు ను కుల ప్రముఖులచే కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రారంభించాం.
- జిల్లా, నియా యొక్క వర్గం, మండలం, గ్రామల వారీగా కన్వినర్‌లను నియమించి సభ్యత్వ లు చేసి రాష్ట్ర స్థాయిలో పూర్తి కమిటీ నిర్మాణం చేస్తాము.
- 117 నియోజకవర్గం లో దాదాపు 1000 సభ్యులతో అన్ని వాట్సాప్ గ్రూప్ నిర్వహించడం జరుగుతుంది. మరియు

☛ స్పోర్ట్స్ వింగ్ ☛ ఐటీ వింగ్ ☛ స్టూడెంట్స్ వింగ్

☛ డాక్టర్ వింగ్ ☛ పోలీసు వారియర్స్ ☛ న్యాయవాదుల విభాగం


☛ యువ రాజకీయ నాయకుల విభాగం ☛ గర్ల్స్ విభాగం

☛ కులం వైపు వారి సంబంధిత ప్రయత్నాల కోసం.

☛ మన పటేల్‌లను వారి సంబంధిత పటేల్ నియోజకవర్గ సమూహాలకు విస్తరించడానికి మరియు పరిచయం చేయడానికి సమిష్టిగా కృషి చేస్తూ, వారికి మున్నూరుకాపులోని యువతను కనెక్ట్ చేయడానికి, పరస్పర చర్య చేయడానికి మరియు శక్తివంతం చేయడానికి అవకాశం కల్పిస్తాము.

## పటేల్ అనే గేజట్ ఎందుకు?

ఈ మధ్య బీసీ కులాలు ప్రత్యేకించి రాజకీయాల్లో తమ కులతోకను పెట్టుకోవడం చూస్తున్నాము. గౌడ్, యాదవ్, ముదిరాజు, నేత, పటేల్, రజక, ప్రజాపతి ఇలా ఎన్నో. ఆ వర్గాల్లో ఒక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరగడమే దీనికి కారణం. కానీ అదే బీసీ కులాలు ఉద్యోగాల్లోను, వ్యాపారాల్లోను కులం పేరు దాచుకుంటున్నాయి. కారణం వారికి రాజకీయ అండదండలు లేనందున, రాజ్యాంగ రక్షణ లేనందున, నష్ట పోతామనే భయమే అందుకు కారణం. ఒక్క పేరు లేదా తోక కొన్ని కులాలను సంపూర్ణంగా మార్చాయి. ఉదాహరణకు 40-50 ఏండ్ల క్రితం రెడ్డి అనే తోక కేవలం కొందరికే ఉండేది. ముఖ్యంగా భూస్వాములు, దేశముఖ్, సంపన్నులు. గ్రామాల్లో ఉండేవారు కాపుదనం మీద బ్రతికేవారి పేర్లు ఎల్లయ్య, రాంచంద్రయ్య, నర్సయ్య ఇలా ఉండేవి. కాలక్రమేణా కొందరి పెద్దల ప్రోద్బలంతో ఆ సామాజిక వర్గంలో రెడ్డి అనే తోక ఆనవాయితీగా మారింది. ఆ ఒక్క పేరు ఒక ఐక్యతకు, రాజకీయం, విద్యా, ఆర్థిక ప్రగతికి దోహదపడింది. అలానే కమ్మ వర్గంలో చౌదరి, బ్రాహ్మణ వర్గంలో శాస్త్రి, శర్మ లాంటి తోకలు ఆ వర్గాల ప్రగతికి ఎంతో దోహదపడ్డాయి. ఉత్తర భారతదేశంలో పలు బీసీ కులాల వారు వివక్షకు గురికాకుండా ఉండటానికి శాస్త్రి, శర్మ, ఠాకూర్, తివారి అనే తోకలు పెట్టుకుంటారు. పటేల్ గేజట్ మున్నూరు కాపు ల ఐక్యతకు, రాజకీయం, విద్యా, ఆర్థిక ప్రగతికి దోహదపడుతుంది. తెలంగాణ లో మున్నూరు కాపులు అధిక సంఖ్య లో ఉన్నారు కానీ ఉమ్మడి మహబూబ్నగర్ లో రెడ్డి అని కొందరు నాయుడు అని కొందరు రావు అని పెట్టుకోవడం వాళ్ళ మున్నూరు కాపుల సంఖ్య బలం తగ్గుతుంది.



## పటేల్ యూత్ ఫోర్స్ లక్ష్యలు?

- మున్నూరు కాపుల కోసం ప్రభుత్వం నుండి తీసుకోవలసిన గెజిటెడ్ ట్యాగ్ "పటేల్" అది మన హక్కు
- హైదరాబాద్‌లో మున్నూరు కాపు కమ్యూనిటీ విద్యార్థుల కోసం బాలికలు మరియు అబ్బాయిల కోసం ప్రత్యేక హాస్టళ్లను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్.
- ప్రతి జిల్లాలో మా మున్నూరు కాపు కమ్యూనిటీ విద్యార్థులకు అబ్బాయిలు మరియు బాలికల హాస్టళ్లు కావాలి.

## భవిష్యత్తు కార్యక్రమలు ఏంటి?

మే నెల కరీంనగర్‌లో 50 వేల పటేల్ యూత్‌తో యువ గర్జన నిర్వహించడం నిర్ణయం జరిగింది. దీని ద్వారా యూత్‌ను ఒక వేదికకు తీసుకరావడం పటేల్ గేజట్ మరియు హైదరాబాద్‌లో 1000 మంది వసతి గల హాస్టల్ నిర్మాణం సాదించాలి అనే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నాం.

## మున్నూరు కాపు జర్నలిస్ట్‌ల పాత్ర ఏంటి?

నేను మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గా ఉండడం ద్వారా పటేల్ యూత్ ఫోర్స్ నిర్మాణం మరియు కార్యక్రమల నిర్వహణలో మున్నూరు కాపు జర్నలిస్ట్ లు పెద్దన్న పాత్ర పోసించారు.అన్ని కార్యక్రమలకు అండగా నిలిచారు. వారి సహకారాలతో ముందుకు వెళ్లడం జరుగుతుంది.కుల సేవ మరియు అభివృద్ధి లో మున్నూరు కాపు జర్నలిస్ట్ పాత్ర కీలకం అని పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు